


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం | 16 మే 2025





## వీరయ్యచౌదరి మృతి
# పార్టీకి తీరనిలోటు

**పార్టీ పటిష్టత కోసం కష్టపడిన వీరయ్య హత్య బాధాకరం**

**హత్యా నిందితులను కఠినంగా శిక్షిస్తాం**

**వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ**

**అమ్మనబ్రోలులో కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారా లోకేష్**

**వీరయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులు**

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. గురువారం మండలంలోని అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్ ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి

మిగతా 3లో





## ఉగ్రన్న మాట నిలబెట్టుకో: నారాలోకేష్

సూర్యప్రతినిధి, ఒంగోలు

యువగళం పాదయాత్రలో కనిగిరి నియోజకవర్గ పరిస్థితులు చూసా నాడే మాటిచ్చా అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలు నివారించేందుకు కృషి చేస్తా అని చెప్పా. ఇచ్చిన హామీ మేరకు పిసిపల్లి మండలంలోని దివాకరపురం వద్ద రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇక పనుల్లో పరుగులు పెట్టించు అంటూ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో సంభాషించారు.



# వర్గ విభేదాలు వద్దు

**సమన్వయంతో గ్రామాల్లో పార్టీ కోసం పని చేయాలి**

**కష్టపడిన కార్యకర్తలకు రాజకీయంగా ప్రాధాన్యత**

**సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వర్గ విభేదాలు వద్దు, మనందరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమే, సమన్వయంతో గ్రామాల్లో క్యాడర్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. గురువారం ఒంగోలు నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో ఒంగోలు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ టిడిపిలో గ్రూపు రాజకీయాలకు తావు లేదని మనమంతా టిడిపి కుటుంబ సభ్యులమేనని

మిగతా 3లో



## ఆవులమంద పంచాయతీకి గ్రేడ్ వన్

**గొట్టిపాటి లక్ష్మి కృషితో ఎంపిక - కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి సహకారంతో ఆవులమంద పంచాయతీ గ్రేడ్ 1 పంచాయతీగా ఎంపికైంది. ఆవులమంద పంచాయతీ గ్రేడ్ వన్ పంచాయతీగా అధికారులు నివేదిక విడుదల చేయడంతో పంచాయతీ ప్రజలు గొట్టిపాటి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆవులమంద పంచాయతీని పునర్విభజించడం వల్ల అభివృద్ధి వేగంగా జరగడానికి, పరిపాలన సక్రమంగా జరగడానికి అవకాశం ఉందని పంచాయతీ ప్రజలు తెలిపారు. గ్రేడ్ వన్ పంచాయతీగా నామకరణం చేసేందుకు సహకరించిన గొట్టిపాటి లక్ష్మికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని ఆవులమంద పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

www.kimshospitals.com
KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES
మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?


13 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం
డా. నరేంద్రనాద్ మేడా వారి వైద్య బృందం నుండి

డా॥ బి. విశాల్
MBBS, DNB, M.Ch, (Vascular Surgery. MMC, Chennai)
Consultant Vascular & Endovascular Surgeon
తేది : 18-05-2025 ఆదివారం
కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు
ఉ॥ 10గం॥ నుండి సా॥ 4గం॥ వరకు అందుబాటులో ఉంటారు
వివరములకు 08592 667788, 70958 78686

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కళశ శోభాయాత్రలో మేనక గజవాహనం



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగం కొండ ప్రసన్నాంజనేయస్వామి రాతిమండపం మహాకుంభాభిషేకం రోజున కళశ శోభాయాత్రలో పాల్గొనే ందుకు 1700 మంది మహిళా భక్తులు సిద్ధపడ్డారు. పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక సాధకురాలు వేమూరి రమాసుందరి నేతృత్వంలో మొత్తం 1100 మంది మహిళా భక్తులు మూడు వారాల పాటు ప్రత్యేక దీక్ష చేపట్టారు. వీరికి తోడుగా మరో ఆరు వందల మంది భక్తులు శోభాయాత్రలో పాల్గొనే అవకాశం ఉంది. గుండ్లకమ్మ నదిలోని చలమ ల్లోని నీటిని కళశాలలో నింపుకుని యాత్రలో పాల్గొననున్నారు. యాత్ర లో పాల్గొనదలచిన వారికి ఆలయ అధికారులే కళశాలను సమకూర్చ నున్నారు. 19వ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి మంత్రించిన నదీ జలాలను ముత్తయిదువులు నిబద్ధత తో మేనక గజవాహనం ముందు బాగాన నిలువగా మిగిలిన భక్తులు అనుసరించనున్నారు. పలు సినిమా ల్లో నటించి, శిక్షణ పొందిన 'మేనక శోభాయాత్రలో పాల్గొనే 'మేనక గజవాహనం ఇప్పటి వరకు పలు చలనచిత్రాల్లో నటించి, శిక్షణ పొంది నట్లు గా ఆలయ సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు తెలిపారు. అరుంధతి, బాహుబలి.. వంటి ప్రజా దరణ పొందిన సినిమాల్లో నటించినట్లు చెప్పారు. దీని రక్షణకు అటవీ, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు సంసిద్ధులవుతున్నారు. గుండ్లకమ్మ నది పరిసరాలను శుభ్రం చేసే పనులను సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు, ప్రముఖులు స్వీయ పర్యవేక్షణ జరిపారు. 20మంది వాలంటీర్ల సాయంతో నదీ జలాలను ఒక్కొక్కటిగా మహిళా భక్తులకు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. గుండ్లకమ్మ నది నుంచి గాంధీబొమ్మ కూడలి, పాతబస్టాండ్, భవానీకూడలి మీదుగా శింగరకొం డకు కళశ శోభాయాత్ర సాగనుంది.

## రేపు వేమూరులో స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో శనివారం స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిం చబడుతుందని తెలు గుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయ సిబ్బంది గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ తేదీ శనివారం ఉదయం గం 9.00 లకు బాపట్ల జిల్లా వేమూరు మండలంలోని వేమూరు గ్రామం నందు స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమము నిర్వహించబడుతుందన్నారు.ముందుగా వేమూరు బస్టాండ్ సెంటర్ లో చలివేంద్రం ప్రారంభించి,అక్కడ నుండి ర్యాలీ గా ఎన్టీఆర్ పురవేదిక వద్దకు వెళతారన్నారు.అక్కడ మానవహారం నిర్వహించిన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వేమూరు శాసనసభ్యులు నక్కా.ఆనంద బాబు,రాష్ట్ర రెవెన్యూ శాఖా మాత్యులు అనగాని సత్యప్రసాద్,గృహ నిర్మాణ,ఇన్ఫర్మేషన్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ శాఖా మాత్యులు కొలుసు పార్థసారథి,బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్ కృతిక శుక్ల,బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,రేపల్లె డివిజన్ ఆఫీసర్ ఎన్.రామలక్ష్మి,మరియు జిల్లా ముఖ్య ఆధికారులు ఈ కార్యక్రమం నందు పాల్గొంటారన్నారు.వేమూరు నియోజకవర్గం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పంటసాగుదారుల హక్కు పత్రాలపై అవగాహన



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లపర్రు, మంత్రిపాలెం, సజ్జావారిపాలెం గ్రామ సచివాలయాల్లో పంటసాగుదారుల హక్కు పత్రాలపై బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. మండల వ్యవసాయా ధికారి వి. రమేష్‌బాబు, మండల డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారా యణలు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు అందజేసే అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, పండిన పంట అమ్ముకునేందుకు సీసీఆర్‌సీ కార్డులు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. సీసీఆర్‌సీ కార్డులు కలిగిన కౌలు రైతులు 11 నెలలు పండించే పంటలపై హక్కు కలిగి వుంటారని అన్నారు. ఆయా సచివాలయాల్లోని గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి పొందాలన్నారు. అనంతరం జీలుగ, జనుము, పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. గుర్తించిన కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, మంత్రిపాలెం సర్పంచ్ మల్లంపాటి ప్రమీల, ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు పి. చిట్టిబాబు, ఎం. వినుష, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకల్లో ప్రముఖులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు పులి రామచంద్రారెడ్డి, పులి శేఖర్, పులి మాల్యాద్రి కుమార్తెల ఓణీల వేడుకలు బుధవారం రాత్రి ముండ్లపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఓణీల వేడుకల్లో మండలానికి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారా యణ యాదవ్, రెడ్డికార్పొరేషన్ మాజీచైర్మన్ చింతలచెరువు సత్యనారా యణరెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైసీపీ జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్), వైయస్ఆర్ టియుసి జిల్లాఅధ్యక్షుడు మితికేల గురవయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులి బ్రదర్స్ కుటుంబ సభ్యులు, పలు వురు నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలు చేసే వారిపై కేసులు





నగరం, మేజర్‌న్యూస్: మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు చేసేవారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయాలని రేపల్లె రెవె న్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి మం డల అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని పెదపల్లి, పెదమట్లపూడి, సిరిపూడి, చినమట్లపూడి, పూడివాడ తదితర గ్రామాల్లో ఆమె ఆకస్మికంగా పర్యటించి అక్రమ మట్టి తవ్వకాలను పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో తవ్విన అక్రమ మట్టి నిల్వలను ఆమె గుర్తించి, ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమ మట్టి తవ్వకాలు ఉపేక్షించబోమని, అలాంటివారిపై చట్టపరమైన చర్యలు గైకొంటామని హెచ్చరిం చారు. అనంతరం మండల తహశీల్దారు కార్యాల యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్డీఓ రామలక్ష్మి మాట్లాడు తూ రైతులు చెల్లించాల్సిన నీటిపన్ను, శిస్తు వగైరాలు సకాలంలో వసూలు చేయాలన్నారు. మండలం లో రీ సర్వే చేయాల్సిన భూములను గుర్తించా లన్నారు. సమావేశంలో మండల తహశీల్దారు జి. నాంచారయ్య, డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల్లో జ్ఞానాన్ని పెంచుతున్న గ్రంథాలయ విజ్ఞాన శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాల యంలో గురువారం ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధీనంలో ఈనెల 28వ తేది నుండి జూన్ 6వ తేది వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 15వ రోజు కార్యక్రమాలకు 106 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మీ ప్రసాద్, ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి స్పేర్ టైం యాక్టివిటీస్‌లో అక్షరాలతో బొమ్మలు గీయటం, పదాల అల్లిక నేర్పించటం, పజిల్ గేమ్స్, కథలు చెప్పటం, కథలు చదివించడం, పిరమిడ్ ధ్యానం, తెలుగు పద్యాలు, పొడుపు కథలు, మోటివేషనల్, జనరల్ నాలెడ్జ్, స్పోకెన్ ఇంగ్లీషు, డాన్స్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ పిల్లల మానసిక ఉల్లాసానికి విజ్ఞానం పెంపొందించే పుస్తకాలతో పాటు క్రీడలు తోడ్పడతాయని, ప్రతి ఒక్కరూ కూడా గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని, గ్రంథాలయంలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, టి.శ్రీనివాసరావు, జాలాది మోహన్, వి.వెంకయ్య, కె.నాగలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పార్టీకి సేవలు అందించిన ప్రతి కుటుంబానికి తెలు గుదేశం పార్టీ ఎల్లవేళ అండగా ఉంటుందని రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని అన్నారు. ప్రజ్ఞ పంచాయతీ చెక్క వారి పాలెం గ్రామంలో కూటమి నాయకుడు అడుసుమల్లి హరి మామ అయిన కట్టుపల్లి ప్రసాద్ ప్రమాదవ శాత్తు కాలువలో పడి మృతి చెందగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన రాము కొలసాని ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, సాగునీటి సంఘం అధ్యక్షులు రాగం కళ్యాణ్, సర్పంచ్ అరవ శంకరరావు, మాజీ సర్పంచ్ ఉప్పాల నాగయ్య, నల్లపాటి ఎల్లయ్య, మోర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన బ్రహ్మోత్సవాలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు గురువా రంతో ముగిశాయి. ఈ సందర్భంగా చక్రస్నానం, పూర్ణాహు తి, హోమం నిర్వహించారు. అనంతరం తెలగ సంఘం ఆధ్వర్యంలో వసంత సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు వసంతం, గులాం, ఉత్సా హంగా, కోలాహలంగా పురవీ ధులలో గ్రామోత్సవం నిర్వహి ంచారు. కార్యక్రమాలను దేవస్థానం ఇఓ పి.రా మకృష్ణారావు, చైర్మన్ మాగులూరి సత్యనారాయణ పర్యవేక్షించారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామాలు అభివృద్ధి చెం దాలంటే ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని అన్నారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు గరువుపాలెం పం చాయితీ పిల్లల వారి పాలెం లో సీసీ రోడ్లకు రాము శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్రవంతి, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, నాయకులు నల్లపాటి ఎల్లయ్య, అరవపల్లి బులియా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అనగాని విరాళం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం చోడాయపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ 1,05,000 రూపాయాలను గురువారం చోడాయపాలెం గ్రామ ప్రజలకు అందచేశారు.



## మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి: ఐద్వా రమాదేవి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మహిళల అభివృద్ధే దేశ అభివృద్ధి అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. జనశిక్షణా సంస్థ వారి ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) సౌజన్యంతో సంతనూతలపాడులోని సుందరయ్య భవనంలో తొంబై రోజులు డ్రసెస్ మేకింగ్ శిక్షణ ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆధునిక సమాజంలో మహిళలు ఏదో ఒక వృత్తి శిక్షణ పొంది వారి నైపుణ్యాలను పెంపొందించుకోవడం అవసరం అన్నారు. మండల కార్యదర్శి నెరుసుల మాలతి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శ్యామ్ సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు కే.బుజ్జి, టైలరింగ్ టీచర్ అనురాధ పాల్గొన్నారు.







## వీరయ్యచౌదరి మృతి పార్టీకి తీరనిలోటు

**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహ రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, జిల్లా టిడిపి ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్గ విభేదాలు వద్దు

**మొదటి పేజీ తరువాయి** పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా కూర్చొని సమస్యను పరిష్కరించుకుందామని తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపికి వచ్చిన మెజార్టీపై పంచాయతీల వారీగా పోలింగ్ బూత్‌లో వచ్చిన ఓట్ల సంఖ్యను కార్యకర్తల దృష్టికి తీసుకొచ్చారు. గతంలో చేసిన అభివృద్ధి చేసిన పనులను నాయకులు, కార్యకర్తలకు వివరించారు. భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికి పదవుల్లో గుర్తింపును ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 14 పంచాయతీలకు నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు గా గుండపనేని శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులుగా వలేటి రాంబాబుతో పాటు 13 అనుబంధ సంఘాల అధ్యక్షులును ఎన్నుకున్నారు. మండల క్లస్టర్ కన్వినర్‌గా నల్లమోతు బాల గంగాధర్‌ని నియమించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధి బాటలు వేయాలి

### పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధి అంశాలపై కలెక్టర్ జె.వెంకటమురళి

సూర్యప్రతినిధి బాపట్ల



పొదుపు సంఘాలలోని 30 వేల కుటుంబాలకు జీవనోపాదులు కల్పించడం, వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పొదుపు మహిళల జీవనోపాధుల కార్యకలాపాలు, ఆర్థికాభివృద్ధి అంశాలపై గురువారం మేఘా మధనం బాపట్లలోని సాయిరామ్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. డిఆర్‌డిఏ, మెప్మాలోని క్షేత్రస్థాయి పట్టణ, గ్రామ సంఘాల నాయకులకు మెగా వర్క్‌షాప్ నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలయ్యే పథకాలు, రాయితీలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. సీడాప్ ద్వారా నిరుద్యోగ యువతకు నిర్వహిస్తున్న శిక్షణలు, ఉద్యోగ అవకాశాలపై రూపొందించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను ప్రథమంగా నిలిపి ఏపీ గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం, అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని ఈ సందర్భంగా అధికారులు, గ్రామ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. పొదుపు మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. వారంతా నికర ఆదాయం సాధించేలా చైతన్య పరచాలని సూచించారు. పేదరికం నుంచి మహిళలను బయటకు తెచ్చేందుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం వెచ్చిస్తున్న రూ.కోట్ల నిధులను మహిళలకు చేరువయ్యేలా సహకరించాలన్నారు. అభివృద్ధి ఫలాలు పేద కుటుంబాలకు చేర్చాల్సిన బాధ్యత మీ పైనే ఉందన్నారు. బాపట్ల జిల్లాలో 33 వేల 390 పొదుపు సంఘాలు ఉండగా అందులో నాలుగు లక్షల కుటుంబాలు సభ్యులుగా ఉన్నాయన్నారు. అందులో ఈ ఏడాది ముప్పై వేల కుటుంబాల జీవన స్థితిగతులను మార్చడానికి కార్యోన్ముఖులు కావాలని వారిలో స్ఫూర్తినింపారు. మహిళలను లక్షాధికారులను చేసేలా జ్ఞానోదయం చేయాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి బాపట్ల జిల్లా వేదికగా మారాలన్నారు. పశు సంపద వృద్ధితోనే పాల ఉత్పత్తి పెరుగుతుందని, తద్వారా ఆదాయ వనరులు అధికమవుతాయన్నారు. ఇందుకు అవసరమయ్యే పశు దాణ ఉత్పత్తికి ప్రభుత్వ భూమి లీజ్‌కు ఇస్తామని ప్రకటించారు. నామమాత్రం అద్దెకు భూమి కేటాయిస్తామన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి కె.శ్రీనివాసరావు తెలిపారు. రూ.ఒక లక్ష నుంచి రూ.10 లక్షల వరకు పొదుపు మహిళలకు హామీ లేని రుణాలు అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. పొదుపు మహిళలకు అమలయ్యే పథకాలపై అవగాహన పొంది సభ్యులను లక్షాధికారులను చేయాలని సూచించారు. జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ద్రాక్షావల్లి, సిపిడిసిఎల్ ఎస్సీ ఆంజనేయులు, ఎల్ డి యం శివకృష్ణ, మెప్మా పిడి పి.శ్రీహరి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుశిక్షణ కేంద్రాన్ని పరిశలించిన ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలులో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన కుట్టు నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని గురువారం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రానికి వస్తున్న శిక్షకులు, అభ్యాసకులు కేంద్రం నిర్వహణ పట్ల ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే శిక్షణ కేంద్రం ప్రభుత్వం అవకాశం కల్పించి, మహిళలు చేతి పనులు నేర్చుకొని కుట్టు నైపుణ్యాన్ని పెంచుకున్నట్లయితే స్వయంగా సంపాదించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు.





మంత్రి నారా లోకేష్‌కు కరచాలనం ఇచ్చేందుకు ప్రజల ఉత్సాహం, తమ ఫోన్‌లతో ఫొటోలు తీస్తున్న మహిళలు



## సిఎండిలతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

### వ్యవసాయ కనెక్షన్లు, కరెంట్ కోతలు, సూర్యఘర్ పనుల పురోగతిపై సమీక్ష

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు, విద్యుత్ కోతలు, పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిపై డిస్కంల సీఎండీలతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సచివాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు మంజూరు చేసిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై చర్చించారు. డిమాండ్ మేరకు రైతులకు అవసరమైనన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. వ్యవసాయ సీజన్ నాటికి దరఖాస్తు చేసుకుని, అర్హులైన ప్రతి ఒక్క రైతుకి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరెంట్ కోతలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ఎట్టి పరిస్థితుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించాలని ఆదేశించారు. అప్రకటిత కరెంట్ కోతలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగితే స్థానిక ప్రజలకు ముందస్తు సందేశం అందేలా చూడాలని తెలిపారు. విద్యుత్ శాఖలో పెండింగ్ పనులపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరా తీశారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిపై సీఎండీలతో చర్చించిన మంత్రి ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మరో వైపు క్షేత్రస్థాయిలో పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి వైపు ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఇటీవల మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీగా బాధ్యతలు చేపట్టిన పుల్లారెడ్డి హాజరుకాగా మరో ఇద్దరు సీఎండీలు వర్చువల్‌గా హాజరయ్యారు.

# జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొనాలి: ఎమ్మెల్యే నరేంద్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: మన భారతదేశంపై పిరికిపంద దెబ్బ తీసిన పాకిస్తానీలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా తగిన బుద్ధి చెప్పిన మన భారతదేశ సైనికుల సాహసం గొప్పదని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయ వంతంగా చేపట్టిన మన భారత సైనికులకు సంఘీ భావంగా ది.16/05/2025 శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ నుండి జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు జాతీయ జెండాలు పట్టుకొని ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరగబోయే ఈ ర్యాలీలో పలువురు వ్యాపారవేత్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు, విద్యార్థులు,వివిధ హెూదాలో ఉన్న ఉద్యోగస్థులు, ఎక్స్ ఆర్మీ ఉద్యోగస్తులు, అలాగే యువతి యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు బాపట్ల నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు పట్టణ ప్రాంత ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మన భారతదేశంపై దాడులు జరిగితే ఎటువంటి బుద్ధి చెప్పాలో మన ఆర్మీ జవాన్లు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం గర్వంగా ఉందన్నారు. శుక్రవారం మనందరం చేసే కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని అన్నారు.అందుకు ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలతో పాల్గొనాలని పేరుపేరునా ఓ భారతీయ పౌరుడిగా కోరుతున్నానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.



## కలెక్టర్‌ను సన్మానించిన డిఈవో పురుషోత్తం

సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి నీ శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించారు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం. 2025-2026 సంవత్సరం నుండి పాఠశాలలను పునర్వ్యవస్థీకరణ బాపట్ల జిల్లాలో 1341 పాఠశాలల్లో, ఫౌండేషన్ పాఠశాలలు116, బేసిక్ ప్రైమరీ పాఠశాలల759, మోడల్ ప్రైమరీ పాఠశాలలు 232, ప్రాథమిక ఉన్నత పాఠశాల 45, ఉన్నత పాఠశాలలు 189 లను పునర్వ్యవస్థీకరణ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించినందుకు విద్యాశాఖ డైరెక్టర్ వి విజయ రామరాజు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం సన్మానించారు. బాపట్ల అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ డి ప్రసాద్ రావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## రియాజ్‌ను కలసిన ఏడుకొండలు



పామూరు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ కార్పోరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ ను పామూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు దర్శి ఏడుకొండలు కలిశారు. కని గిరి నియోజకవర్గ ఇంచార్జ్ వరికూటి నాగరాజుతో కలిసి ఒంగోలు జనసేన పార్టీ కార్యాలయంలో రియాజ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## చెల్లని చెక్కు కేసులో లక్ష రూపాయల పరిహారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: చల్లని చెక్కు కేసులో ఒక లక్ష రూపాయలు పరిహారంతో, ఒక సంవత్సరం వీధి శిక్ష విధించిన గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్టు క్లాస్ న్యాయమూర్తి జె.పంగులూరు మండలంనకు చెందిన ఎన్.ఎన్.స్మార్ట్ టెక్నాలజీస్ ప్రోపయిటర్ నాలి నాగార్జున, కంభం గ్రామంలోని బెస్తవీధికి చెందిన సొరకొండ శ్రీనివాసులు అను వ్యక్తి నుండి ఒక లక్ష రూపాయలు అప్పుగా తీసుకొని, అప్పును తిరిగి చెల్లించేందుకుగాను ఒక లక్ష రూపాయలుకు చెక్కు ఇవ్వటం జరిగినది. సొరకొండ శ్రీనివాసులు చెక్కును నగదు రూపంగా మార్చుకొనేందుకు బ్యాంకులో వేయగా, చెక్ బౌన్స్ అవటం జరిగింది. దాని తాలూకా కేసు సుదీర్ఘ విచారణ ఏడు సంవత్సరములు జరుగగా, ఈమధ్య కొత్తగా విధుల్లో చేరిన గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్టుక్లాసు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర గురువారం నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల పరిహారం విధిస్తూ తీర్పునిచ్చారు.

## ఆర్టీసీ ఉద్యోగుల అభినందన సభ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఏప్రిల్ నెలకి సంభవించిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏపి యస్ ఆర్టీసి మార్కాపురం డిపో ఆవరణలో డిపో మేనేజర్ ఎయస్ నరసింహులు ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్నిండెంట్ (టి) ఇతర ఉద్యోగులు హాజరయ్యారు. హై ఇపికె సాదించిన కండక్టర్లు, బాషాహుస్సేన్, బి.సుబ్రహ్మణ్యం, ఏ.రామిరెడ్డి, హైకెయం పియల్ సాధించిన డ్రైవర్స్ మొదటి స్థానం విబి కాశయ్య 7.44 కెయంపియల్, రెండవ స్థానం యంబి కాశయ్య 6.96 కెయంపియల్, ప్రాడక్ట్ వైజ్ ప్రతిభ కనబరచిన ఉద్యోగులు యం.శ్రీనివాసులు (డ్రైవర్, సూపర్ లక్జరీ), జి.మూర్తయ్య (కండక్టర్ ఎక్స్‌ప్రెస్) యస్‌కె యన్ అహమద్( కండక్టర్, పల్లెవెలుగు). వీరికి డిపోమేనేజర్ చేతుల మీదుగా నగదు పురస్కారం అందజేశారు.

# రెండో రోజు మహాకుంభాభిషేకం





అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ రాతి ముఖమండపం నిర్మాణం పనులు పూర్తి అయి మహాకుంభాభిషేకానికి ఏర్పాట్లు జరుగుతున్న వేళ రెండోరోజు విశేష కార్యక్రమాలు జరిగాయి. ఉదయం జీవధ్వజము,ఆలయం చుట్టూ విమానశిఖర గోపురాన్ని దాతలు, ఆలయ సహాయ కమిషనర్ఎం. తిమ్మానాయుడు ఆధ్వర్యంలో ప్రదక్షిణలు, పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాల వద్దకు చేర్చారు. ముఖమండపు ప్రధాన దాతలు కోట శ్రీనివాసకుమార్, నల్లమలుపు విజయభాస్కరరెడ్డి, గుంజి కృష్ణారావు-కాట్రగడ్డ అనిల్ కుమార్ దంపతులు, ధ్వజస్తంభదాత శంకరా రెడ్డి కుటుంబ సభ్యులు ఈకార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాగశాల వద్ద గణపతిపూజ, మండపార్చనలు, సూర్యనమస్కారములు. మహన్యా పారాయణం, అభిషేకం, వేదపారాయణం, సుందరకాండ పారాయణం పఠించారు. సాయంత్రం ఆవరణ దేవతా హవనము, ధాన్యాధివాసము, హవనములు. బలిహరణలు, వేదస్వస్తి, నీరాజనం, మంత్రపుష్పం అందించారు. వేదపండితులు వంగల హరిశంకరావదాని ద్వారకాతిరుమలకు చెందిన సూరివరపు, శివరామకృష్ణ, అవధాని నేతృత్వం వహించారు. వంగల కృష్ణమూర్తి అవదాని, కూరపాటి అంజనేయ అవధాని, స్థానిక అర్చకులు పాల్గొన్నారు.



## డోర్ టు డోర్ పునః పరిశీలన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపులు జరుగుతున్న భవనాలు ఖాళీ స్థలాలు పునః పరిశీలన డోర్ టు డోర్ సర్వే చేసి పన్నుల పరిధిలో లేని భవనాలను అసెస్మెంట్ అన్ అసెస్మెంట్‌లను గుర్తించి పన్నుల వసూళ్లకు సచివాలయ అడ్మిన్ సెక్రటరీలకు, పురపాలక రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి. ఈ సమావేశంలో రెవిన్యూ ఆఫీసర్ అబ్దుల్ జబ్బర్, మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, ఇమామ్, సచివాలయ పరిపాలన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పంట నమోదుకు కౌలురైతు కార్డు



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామాలలో కౌలు కార్డులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ కౌలుదారులకు వ్యవసాయశాఖ సహకారంతో రెవెన్యూ అధికారుల ద్వారా కౌలు కార్డులు అందిస్తున్నమని తెలిపారు. కౌలు కార్డుల ఉంటేనే పంట నమోదు చేయించుకోవచ్చని, తద్వారా పంటల బీమా, నష్ట పరిహారం, కనీస మద్దతు పొందవచ్చని తెలిపారు. కౌలు దారులు వ్యవసాయ రుణాలు బ్యాంకుల ద్వారా పొందాలన్నా, అన్నదాత సుఖీభవ ద్వారా ఆర్థిక సాయం పొందాలన్నా కౌలు కార్డు తప్పనిసరి అని వివరించారు. కౌలు దారునికి పంట మీద తప్ప భూమి మీద ఎటువంటి హక్కు ఉండదని కావున భూ యజమాని నిర్భయంగా కౌలు దారునికి సహకరించవచ్చని తెలిపారు. కౌలు కార్డు కోసం రైతులు భూమి తాలూకు పాస్ పుస్తకం, కౌలు దారుని ఆధార్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు ఫోన్ నంబర్ తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులను లేదా వి ఆర్ ఓలను సంప్రదించాలని కోరారు. వ్యవసాయ శాఖ తరపున ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా భూ ఆధార్ నంబరును గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి, ఈ నెలాఖరు లోపల పొందాలన్నారు, అప్పుడే ఆ రైతులకు అన్నదాత సుఖీభవ, పి యం కిసాన్ పథకం వర్తిస్తుందని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలైన జనుము , జీలుగా 50% రాయితీ పై ఇవ్వడానికి రైతు సేవా కేంద్రాల్లో ఉంచామని, రైతులు దీని కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొని తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఇటీవల దారుణ హత్యకు గురైన టిడిపి నేత మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పరామర్శించారు. లోకేష్ బాబుతో పాటుదర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కూడా హాజరై వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం, అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి లోకేష్, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, జిల్లాలోని మంత్రులు, శాసనసభ్యులు, పార్టీ ఇన్చార్జులు గురువారం వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వీరయ్య చౌదరి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారికి అండగా నిలుస్తామని దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహారెడ్డి, బి.ఎన్.విజయ్ కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లాలోని ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరై వీరయ్య చౌదరికి నివాళులర్పించారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలపై హైకోర్టు స్టే

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె, కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు హైకోర్టు రిజిస్ట్రార్ నుండి ఉత్తర్వులు వచ్చినట్లు ఆయా గ్రామాలకు చెందిన మండల టిడిపి నాయకులు పునుగుపాటి రవికుమార్, అమడసాని బాలకేశవరెడ్డి తెలిపారు. వివరాలకు విద్యావ్యవస్థ మార్పులో భాగంగా మండలంలోని అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను డిగ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ వర్గాలు తెలపడంతో మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన పునుగుపాటి రవికుమార్, కోవిలంపాడు గ్రామానికి చెందిన అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో ఆయా పాఠశాలల యాజమాన్య కమిటీ ప్రతినిధులు హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలుచేయగా హైకోర్టు జూన్ నెల 26వ తేది వరకు పెదగోగులపల్లె, కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలు యధావిధిగా కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తూ మంగళవారం పిటిషన్ దారులకు స్టేకాపీలు పంపించారు. పాఠశాలల కొనసాగింపుపై హైకోర్టు స్టే మంజూరు చేయడంతో ఆయా పాఠశాలల గ్రామస్థులు పునుగుపాటి రవికుమార్, అమడసాని బాలకేశవరెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, స్థానికుల కృషిని అభినందించి హర్షం వ్యక్తంచేశారు.

# ఉపాధి హామీ పనుల్లో పురోగతి పెంచాలి

**పని ప్రదేశంలో తాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి**

**ఇనమనమెల్లూరులో ఉపాధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపడంతో పాటు పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ షెడ్ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా డ్వామా అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని మండలం ఇనమనమెల్లూరు గ్రామ పంచాయితీలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఇనమనమెల్లూరు గ్రామంలో సాగునీటి కాలువ పూడిక తీత పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీలు వారి పనిచేసిన పనికి సకాలంలో వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి లేనిదీ ఆరాతీశారు. అదేవిధంగా కూలీల పనిప్రదేశంలో త్రాగునీరు, నీడ షెడ్ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశిం చారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుని పనిచేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పదకం సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డ్వామా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు చేయూత అందించడం అభినందనీయం: ఏఎంసి చైర్మన్ జనార్ధన్




చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రోటరీ కమ్యూనిటీ భవనములో రోటరీ సభ్యుడు, దోగుపర్తి వెంకట సురేష్ జన్మదినం సందర్భంగా చీరాల టౌన్, వేటపాలెం, చీరాల మండలాల పరిధిలో వున్న ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో ఫస్ట్ మార్క్ సాధించిన18 మంది విద్యార్థులను సత్కరించి నగదు బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కౌతవరపు జనార్ధనరావు చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఎన్ఆర్ అండ్ పియం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ వారు యిచ్చిన రూ.18,000లతో కలిపి, ఒక్కొకరిని శాలువాతో సత్కరించి, రూ.1200 నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం,స్వీట్ బాక్స్, నోట్ బుక్స్‌తో పాటు మొక్క అందజేశారు. పందిళ్ళపల్లి హైస్కూల్ నందు 596 మార్కులు సాధించిన సజ్జా దివ్యశ్రీకి బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.11,116లు, అందరూ యిచ్చిన డబ్బులు కలిపి రూ.14,432లు అందజేశారు. వేటపాలెం బిబిహెచ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్‌లో 3వ ర్యాంక్ సాధించిన తుమ్మలపెంట శ్రీవిష్ణుప్రియకి డి.వి.సురేష్, అందరూ ఇచ్చిన డబ్బులు మొత్తం కలిపి రూ.4,316లు అందజేశారు. చైర్మన్ జనార్ధనరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో అనేకం చేయాలని, విద్యార్థుల చదువుకు చేయూత నివ్వాలని, విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, కె.జనార్ధనరావు, బి.హేమంత్ కుమార్, గుర్రం రాఘవరావు, కరణం శ్రీనివాస బాబు, జి.వై.ప్రసాద్, నారాయణమూర్తి, శీరాం రమేష్, డా.బాబూరావు, జాలాది కృష్ణ, పూర్ణా, వీరాంజనేయులు, శ్రీనివాసరావు, నాగరాజు, ఉమామహేశ్వరరావు, రోటరీ, వాకింగ్ సభ్యులు, యోగా సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ని కలసిన గొల్లపూడి వేణుబాబు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని నాగులప్పలపాడు మండలం చదలవాడ హెలికాప్టర్ దగ్గర రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వేణుబాబు మాట్లాడుతూ మంత్రి లోకేష్ బాబు ఆప్యాయంగా పలకరించి పార్టీలో సముచితస్థానం కల్పించి నామినేటెడ్ పదవులకి అవకాశం కల్పిస్తామని లోకేష్‌బాబు అన్నారని వేణుబాబు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల నిర్వహించాలి:డిఎస్పీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదర్లో గల అస్త పద్మాలంకాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం శుక్రవారం జరగనుంది. తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా బొప్పుడివారిపాలెం టిడిపి ఆధ్వర్యంలో ఒక ప్రభ భీమవరం టిడిపి ఆధ్వర్యంలో ఒక ప్రభను టిడిపి కార్యకర్తలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తిరుణాల జరుగు ప్రదేశాన్ని దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల జరిగే విధంగా నిర్వాహకులు సహకరించవలసిందిగా ఆయన కోరారు. చిన్న చిన్న విషయాలకై గొడవలు పడొద్దని డీఎస్పీ సూచించారు. గొడవలు పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు తిరునాళ్ల సందర్భంగా సిఐ వై.రామారావు ఆధ్వర్యంలో ఇరువురు ఎస్ఐలు 30 మంది సిబ్బందితో శాంతిభద్రతలు నిర్వహిస్తున్నట్లు ముండ్లమూరు ఎస్సై కమలకర్ తెలిపారు.

## వైభవంగా సీతారాముల ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట పంచాయతీ బొంతవారిపల్లె గ్రామంలో శ్రీసీతారాముల ఉత్సవాలను గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. చివరిరోజు గురువారం సీతారాముల వసంతోత్సవం, అనంతరం వనయాత్ర ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో ఉత్సవ విగ్రహాలకు అర్చకులు శ్రీరామ్మూర్తిశర్మ ప్రత్యేక పూజలుచేసి అనంతరం గ్రామానికి చెందిన డి.రాజశేఖరరెడ్డి జ్ఞాపకార్థం సరళ సమకూర్చిన పల్లకీపీఠంపై ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించి ఉత్సవాలను విజయవంతంగా ముగించారు.

## మానసిక ఉల్లాసానికి సమ్మర్ క్యాంపులు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు సమ్మర్ క్యాంపు గత రెండు రోజుల నుండి నిర్వహించడం జరిగింది. ఈ రెండు రోజుల్లో విద్యార్థులకు నీతి కథలు, డ్రాయింగ్, మ్యాజిక్, కార్టూన్స్, డ్యాన్స్ తదితర వంటివి ఈ క్యాంపులో చిన్నపిల్లలకు నేర్పించడం జరిగిందని జనన వేదిక జిల్లా నాయకులు ప్రసాద్, ఐద్వా నాయకురాలు రమాదేవి తెలియజేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మాటలను విద్యార్థులు వినాలని, సృజనాత్మకత కలిగి ఉండాలని, పాఠశాలలు మాత్రమే విద్యార్థులను అభివృద్ధి చేయలేవనీ, తల్లిదండ్రులు, మేధావులు, సమాజాభివృద్ధి కాముకులు పిల్లల ఎదుగుదలకు సహకరించాలని కోరారు. ఇటువంటి క్యాంపులు మానసిక ఉల్లాసానికి, విద్యార్థుల అభివృద్ధికి బాగా ఉపయోగపడతాయని అన్నారు. డ్రాయింగ్ క్లాసులు, సులభంగా బొమ్మలు గీయడంలో మెళకువలు నేర్పారు. ప్రకృతి వ్యవసాయం అవసరాన్ని విద్యార్థులకు వ్యవసాయంపై ఆసక్తి పెరిగేలా మాట్లాడారు.

# 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని, సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక నిర్ణయించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనే యులు పత్రికలకు తెలియజేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను మోడీ ప్రభుత్వం బలహీనపరిచి నాలుగు కోడ్లుగా మార్చిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రకృతి వనరులను విదేశీ స్వదేశీ కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం అన్యాయంగా కేవలం 69వేల కోట్లు మాత్రమే ఉపాధి కేటాయించిందని ఆ చట్టాన్ని క్రమంగా నిర్వీరేం చేసే చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మే 20వ తేదీ జరిగేటువంటి సార్వత్రిక సమ్మె, దానికి మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే నిరసన కార్యక్రమాలు మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరికలా ఉంటాయని వారు అన్నారు. సమ్మెకు మద్దతుగా జరిగే నిరసన కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా వైద్యులకు సూచించారు. గురువారం ఉదయం జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలిసి నాగులుప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. పేషెంట్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ ట్రాకింగ్ విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్‌ను, రోగుల రిజిస్ట్రేషన్ రూమును సందర్శించి రిజిస్ట్రేషన్ రికార్డ్స్‌ను, క్యాజువాలిటి రూములను, అత్యవసర సేవా విభాగంను, ల్యాబ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, ఆసుపత్రి వైద్యులు డా. ఒనారియల్ తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కాలువ మరమ్మతుల పనులు పూర్తి చేయాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: నీటి పారుదల శాఖలోని ఆపరేషన్, నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె, పర్చూరు, చీరాల నియోజకవర్గాలలో నీటి పారుదల శాఖకు ఆపరేషన్, నిర్వహణ కింద మొత్తం 454 పనులకు 12 కోట్ల 59.93 లక్షలు నిధులను క్యాబినెట్ ఆమోదం పొందిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. త్రాగు నీటికి సంబంధించి ఈనెల 10వ తేదీన నీటిని నిలుపుదల చేసినందున, కాలువల్లో నీళ్లు లేక పొడిగా ఉంటుందని, వాటికీ మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మాన్సూన్ వర్షాలు ముందుగా వచ్చే పరిస్థితి ఉన్నందున ఆ పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయా లని, ఆ పనులు అద్దం వలె ఉండాలని అన్నారు. పనులను ఎప్పటికప్పుడు అధికా రులు పర్యవేక్షిస్తూ, వాటి యొక్క పురోగతిని తెలియజే యాలని అన్నారు. గుంటూరు నీటిపారుదల శాఖ ఎస్.ఇ పి వెంకటరత్నం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, చీరాల డ్రైనేజీ ఈ ఈ మురళీకృష్ణ, రేపల్లె డ్రైనేజీ ఈ ఈ ఎం. ప్రేమ్ కుమార్, నీటిపారుదల, డ్రైనేజీ శాఖలకు సంబంధించిన ఏఈలు, డి ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల సాగుపై రైతులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రస్తుతం ప్రభుత్వం 50శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో పచ్చిరొట్ట విత్తనాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల సాగువలన భూమి సారవంతమై శక్తిసామర్థ్యం పెరిగి తెగుళ్లను నివారించి అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జనములు 10కేజీల ప్యాకెట్ 50శాతం రాయితీపోగా 545 రూపాయలు, జీలుగులు 10కేజీల ప్యాకెట్ రాయితీపోగా 615 రూపాయలు, పిల్లిపెసర 8కేజీల ప్యాకెట్ రాయితీపోగా 720 రూపాయలు చెల్లించి సమీప రైతుసేవాకేంద్రంలో క్రిష్ యాప్ నందు రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలని ఏవో రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఎంపీఇఓ పి.శ్రీనివాసులు, ఉద్యాన సహాయకులు అఖిల్ బాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కోటేశ్వరమ్మకు నివాళులర్పించిన ప్రముఖులు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ మూడో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి ప్రముఖులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కౌన్సిలర్ గా వరుసగా నాలుగు సార్లు విజయం సాధించిన చేజర్ల కోటేశ్వరమ్మ తప్ప మరి ఎవరూ లేరని వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. మూడో వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న చంద్రకళ పార్కు లో బెంచీలు ఏర్పాటు చేశారు. మందపాటి ఆంధ్రయ, కళ్ళం హరినాద్ రెడ్డి, విన్నకోట సురేష్, పల్లం సరోజిని, కూచిపూడి ఝాన్సీ,కారుమూరి అంజనేష్, కూచిపూడి శ్యాంసుం దర్, అల్లం గోపికృష్ణ, కాగిత దిలీప్, ఐనంపూడి శాలెం రాజ్ , అడే వంశీ, కోటికలపూడి సురేష్, ఇంటూరు వంశీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## రాతి మండప నిర్మాణానికి విరాళాలు



అద్దంకి మేజర్ న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతిముఖమండపం నిర్మాణానికి భారీగా విరాళాలు సమకూరుతున్నాయి. గురువారం ఉదయం పట్టణానికి చెందిన వ్యాపారి చిన్ని సుధాకరరావు జ్ఞాపకార్ధం భార్య తులశమ్మ కుమారుడు శ్రీహరిరావు ఉమాదేవి దంపతులు రూ. 1,01,116లు విరాళం అందించారు. అలాగే ఉత్తర అద్దంకి కాకానిపాలెంకు చెందిన మాదాల వెంకటేశ్వర్లు స్మారకార్థం భార్య సింగమ్మ, కుమారులు రాంబాబు, శ్రీనివాసరావు, కుమార్తె వరలక్ష్మి పేరుతో రూ.1.01.116లు విరాళం అందించారు. ఆమేరకు తగు రశీదును సహాయ కమిషనర్ఎం. తిమ్మానాయుడు అందించారు. వారి వెంట స్థానిక నేతలు చుండూరి మురళీసుధాకరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## బీట్ ద హీట్‌పై అవగాహన




రేపల్లె, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17 వ తేది శనివారం నాడు జరిగే బీట్ ద హీట్ కార్యక్రమం విజయవతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు కోరారు. గురువారం బీట్ ద హీట్ కార్యక్రమంపై యన్. జి. ఓ. లకు, మునిసిపల్ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి మునిసిపల్ కార్యాలయం లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బిల్డింగ్ ల రూఫ్ టాప్ లలో తోటలు, మొక్కలు పెంచడం ద్వారా ఉష్ణోగ్రతలు తగ్గించి, జీవవైవిధ్యాన్ని పెంపొందించవచ్చునని సూచించారు .పక్షులు, జంతువుల కోసం చిన్న చిన్న నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, హీట్ వేవ్ గురించి పోస్టర్లు, ఆడియో సందేశాల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ మేనేజర్ యన్. ఏ. వి. శివ ప్రసాద్, శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వై. వి. పి. వి. ప్రసాద్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ఎంపిడివో పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాల న్నారు. పనికిరాని వారికి హాజరు వేస్తే సిబ్బం దిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. అనంతరం మండలంలోని పందువ నాగుల వరం, రామ గోపాలపురం సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించా లన్నారు. సమయపాలన పాటించని సిబ్బం దిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సచి వాలయంలో నూతన రేషన్ కార్డులు, రేషన్ కార్డులో మార్పులు చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను సచివాలయ సిబ్బంది పారదర్శ కంగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నూతన విధానాన్ని ఖండిస్తున్నాం: యుటిఎఫ్




దర్శి, మేజర్‌న్యూస్: విద్యారంగంలో సంస్కరణలు అంటూ 117ను యధాతధంగా 9 పాఠశాలల విదానంతో తెచ్చిన విధానాన్ని యు.టి.ఎఫ్ కండిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. జి.ఓ21ను ఖండిస్తున్నామని, తెలుగు, సమాంతర మీడియం లేకుండా ఈ ప్రభుత్వం జి.ఓ తీసుకురావటం దారుణం అన్నారు. సాల్ట్ పథకం రద్దు చేకుండా నిర్బంధంగా ప్రపంచ బ్యాంకు విధానాలు అమలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. 2 లేదా 3 రోజులు చూసి, ఇతర సంఘాలను, పేరెంట్స్‌ను కలుపుకుని ఉద్యమానికి పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీనిగా శ్రీను, అధ్యక్షులు కమ్మ శ్రీనివాసరావు, దొనకొండ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## వధూవరులను ఆశీర్వదించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పొదిలి మండలం వేలూరు గ్రామంలో గుజ్జుల గిరిబాబురెడ్డి, రమాదేవి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరు అయి నూతన వధూవరులు అయిన నందిని, స్వరూప్ రెడ్డిలను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమా వేశం ఈనెల 21వ తేదీన నిజాంపట్నం మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో మండల అధ్యక్షులు చే అధ్యక్షతన సమావేశం జరగనున్నట్లు ఎంపీడీవో నరనాగలక్ష్మి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న సంబంధిత శాఖల అధికారులందరూ 21వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశానికి తప్పకుండా హాజరు కావలసిందిగా ఆమె కోరారు.

## రెండోరోజుకు చేరిన కొలుపులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ దేవత శ్రీ పెద్దింటమ్మ తల్లి కొలుపులు రెండవ రోజుకు చేరుకున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దింటమ్మ అమ్మవారికి సముద్ర స్నానాలు ,మంగళ మేళాలు ,కనుక తప్పెట్లు తో చద్ది నైవేద్యాల ఘటం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుంటా రత్నబాబు,మాడా శ్రీనివాసరావు, సూరినేని మురళీకృష్ణ, మర్రి అశోక్,గరిగంటి శ్రీనివాసరావు, గుర్రాల అప్పారావు, తాండ్ర శ్రీనివాసరావు,తోట ఏసురాజు,ఏమినేని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో భారీ వర్షం

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో గురువారం సాయంత్రం నుండి ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. గురువారం కురిసిన వర్షం వలన ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. అయితే ఈదురు గాలులతో ఉరుములతో మెరుపులతో వర్షం రావడంతో అక్కడక్కడ చెట్లు విరిగి పోవడం, కరెంటు తీగలు కనెక్షన్ దెబ్బ తిన్నాయి.

# 20న సమ్మెను జయప్రదం చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 'మాతా శిశు సంరక్షణ' సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వ ఒప్పందం ప్రకారం జిఒలు అమలు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సదస్సు నిర్వహించారు. 14 ఏళ్ల పాటు జీతం, నాతం లేకుండా వెట్టి చాకిరీ చేసి, ఆందోళన ఫలితంగా సాధించు కున్న ఒప్పంద జిఒల అమలుకు ఈనెల 20న జాతీయ సమ్మెలో భాగస్వాములు కావాలని సదస్సు పిలుపు నిచ్చింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ఇరవై ఏళ్ల క్రితం కేవలం యాబై, వంద రూపాయల ఇన్సెంటివ్ కోసం నియమితులైన 'ఆశా వర్కర్ల' సేవలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకున్నను 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' గుర్తించిందన్నారు. ఆశాల సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు ఈనెల 20న సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంట్యాల కల్పన, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ 'ఆశా వర్కర్ల 'ఉద్యమానికి తాము అండగా నిలుస్తామని ప్రకటించారు. యూనియన్ జిల్లా నాయకురాలు పరిశుద్ధం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్లు అరుణ, జిల్లా నలుమూలల నుంచి ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## రీహాబిలిటేషన్ ఎక్విప్మెంట్ పై సమీక్ష

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజుపాలెం హెబిటేషన్లో గతంలో ఫ్లోరోసిస్ బాధితులకు రీ హ్యాబిలిటేషన్ ఎక్విప్మెంట్ ను అందజేశారు. దీనిపై గురువారం రాజుపాలెం హ్యాబిటేషన్ పరిధిలో ఫ్లోరోసిస్ బాధితులకు అందజేసిన ఎక్విప్మెంట్ను జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ వేము అనిల్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 స్కూల్ సర్వే కమ్యూనిటీ సర్వేను నిర్వహించా మన్నారు. ఈ సర్వేలో భాగంగా ఫ్లోరోసిస్ బాధితులైన వారికి 24 వీల్‌చైర్స్, 22 వాకర్స్, 21వాకింగ్ స్టిక్స్, 18వెస్టర్న్ కమోడిటీలను అందజేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా వాటిని పరిశీలించారు.. కొత్త ఇన్స్రుమెంట్ కూడా వస్తాయని అవసరమైతే వాటిని కూడా ఫ్లోరోసిస్ బాధితులకు అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా బాధితులు పరిశుభ్రమైన తాగునీరు, ఆహార నియమాలను కచ్చితంగా పాటించాలి అన్నారు. అనంతరం ఫ్లోరోసిస్ బాధితులకు విటమిన్ సి, విటమిన్ టాబ్లెట్స్ను అందజేశారు. అనంతరం ఏఎన్ఎం, ఆశలకు హెల్త్ఎడ్యుకేషన్ తెలియచేశారు. కార్యక్రమంలో ఉప్పలపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుగుణకుమార్, అర్బన్ పిహెచ్సి డాక్టర్ శరత తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ దొర సేవలు మరువలేనివి : గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కాటన్ దొర చేసిన సేవలు మరువలేనివని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు నిర్మించి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి సర్ ఆర్థర్ కాటన్ చేసిన కృషిని ఎవరూ మర్చిపోలేరని డాక్టర్ లక్ష్మి అన్నారు. ఒక వ్యక్తి తలుచుకుంటే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో కాటన్ మహాశయుడు రుజువు చేశారన్నారు. కాటన్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని స్మృతికి నివాళులర్పిస్తున్నాట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళం అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్:మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మెర్రి పిచ్చయ్య అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. గిద్దలూరు మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల, వెంకటాపురంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించిన పాలుగుళ్ల కిరణ్ కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళం రూ.2లక్షలను సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేసి స్వర్గీయ కిరణ్ కుమార్‌రెడ్డితో వారికున్న అనుబంధాన్ని స్మరించుకు న్నారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి సంఘ పరమైన కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొని సంఘ అభివృద్ధికి కృషి చేశారన్నారు. వీరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థికపరమైన విషయాలకు తమ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు రమణారెడ్డి, కుటుంబసంక్షేమ డైరెక్టర్ వేమయ్య, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుజ్జుల వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అన్నా



పొదిలి, మేజర్‌న్యూస్: వేలూరు గ్రామంలో గురువారం జరిగిన వైకాపా మండల సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి, రమాదేవిల కుమార్తె వివాహ మహోత్సవంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్న రాంబాబు పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులు నందిని, స్వరూప్‌రెడ్డిలను ఆయన అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు పోకలరవిచంద్ర కుమార్తె లక్ష్మీమౌనిక వివాహ వేడుకల్లో గురువారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొని పెండ్లికుమార్తె లక్ష్మీమౌనికను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, జె.లక్ష్మీదేవి, తోట చిన్నా, బొర్రాజు నారాయణ(రష్యా) పెద్దన్న, ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క స్వైర విహారం : పలువురికి గాయాలు




తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరం గ్రామంలో గురువారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఇంటి బయట ఉన్న పిల్లలను, పెద్దలను, మహిళలపై కరిచి గాయ పరచినది. సాయి అను బాలుడిని ఇష్టానురీతిగా కరుస్తున్న సమయంలో గమనించి పెద్దలు అరుపులు వేసి, తరిమి గొట్టటంతో వెళ్లిపోయి నది. అప్పటికే బాలుడి తలపై, గొంతు వద్ద తీవ్ర గాయాలైనాయి. శ్రీలక్ష్మి అనే బాలికను కూడ చేతిపై కరచి గాయపరచినది. ఇదే విధంగా గ్రామంలో పలువురికి స్వల్ప గాయాలైనాయి. గాయపడిన సాయి, శ్రీలక్ష్మిలకు తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స చేసి వ్యాక్సిన్ వేసారు. బాలుడు సాయి తీవ్రంగా గాయపడటంతో వైద్యుల సిఫార్స్ మేరకు ఒంగోలు తరలించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు వైద్యశాల వద్ద బాధితులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి సరియైన వైద్యం అందించాలని సూచించారు.

## ఏపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షల్లో ఆర్ఎస్ అకాడమీ విద్యార్థుల ప్రభంజనం



పొదిలి, మేజర్‌న్యూస్: బుధవారం విడుదల చేసిన ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షల్లో ఆర్ఎస్ అకాడమీ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ విభాగంలో తుమ్మ లక్ష్మీ పద్మజ 712వ ర్యాంక్, బైపిసి విభాగంలో బత్తుల శ్రావ్య 252 వ ర్యాంక్ ను సాధించారు.వీటితో పాటుగా ఐదుగురు విద్యార్థులు 3000 లోపు ర్యాంకులు సాధించారు. ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షల్లో ర్యాంకు సాధించిన విద్యార్థులను గురువారం.ఆర్ఎస్ అకాడమీ నిర్వాహకులు ఎస్.నరసింహారావు, జి.మోహనరావు, అధ్యాపకులు కె.వెంకటేశ్వర్లు, సునీల్, బ్రహ్మయ్య అభినందించారు.

## ఘనంగా మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద వై.సి.పి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌పై ప్రత్యేక దృష్టి

### కాలేజీ ఆవరణను దగ్గరుండి శుభ్రం చేయించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథ పురంలోని జూనియర్ కాలేజీ ఆవరణము అపరిశుభ్రంగా మారివాకర్స్ కు ఇబ్బందికరంగా మారింది. ఆవరణలో చెత్తాచెదారం పేరుకపోవడంతో విష సర్పాలకు నిలయంగా మారింది. ఈ సమస్య పై పలువురు వాకర్స్ కమిషనర్ కేవిఎల్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన కమిషనర్ నారాయణరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావులు గురువారం ఉదయం దగ్గరుండి తమ సిబ్బందితో కాలేజీ ఆవరణను శుభ్రం చేయించారు. నగర పంచాయతీ కమిషనర్ పనితీరుకు వాకర్స్ సంతోషం వ్యక్తం చేశారు.

## బీచ్ త్రో బాల్‌కు చందలూరు విద్యార్థి




దర్శి, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి బీచ్ త్రోబాల్ పోటీలకు చందలూరు పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. చందలూరు పాఠశాల విద్యార్థి ఇత్తడి ఆనంద్ జయ కుమార్ బీచ్‌త్రో బాల్‌కి గురువారం కన్యాకుమారి బయలు దేరి వెళ్ళాడు. ఈ టోర్నమెంటు కన్యాకుమారిలో ఈనెల 17నుండి 19 వరకు జరుగునున్నవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం గురు ప్రసాద్, విద్యాకమిటీ ప్రెసిడెంట్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రెసిడెంట్ జయకుమార్‌ని అభినందించారు బాగా ఆడి పాఠశాలకు మనజిల్లాకు రాష్ట్రానికి మంచి పేరుపేరు తేవాలని ఆకాంక్షించారు.






# యువనేతకు సాదర స్వాగతం

**అమ్మనబ్రోలులో వీరయ్యచౌదరి నివాసానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్**

**చదలవాడ సాయి విష్ణు విల్లాస్‌లో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న నేతలు**

**పుష్పగుచ్చాలతో స్వాగతం పలికిన మంత్రులు గొట్టిపాటి, స్వామి, ఎమ్మెల్యేలు, జనసేన నేతలు, కలెక్టర్, ఎస్పీ, ముఖ్యనేతలు**

**అమ్మనబ్రోలులో యువ నేతను చూసేందుకు ఎగబడ్డ జనం**







నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఇటీవల దారుణ హత్యకు గురైన తెలుగు దేశం పార్టీ నేత, మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించ డానికి విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు జిల్లా ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మండలంలోని చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ప్యాడ్ వద్ద నారా లోకేష్‌కు ఉమ్మడి జిల్లా మంత్రులు గొట్టిపాటి రవి, డా డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్‌లు పుష్ప గుచ్చాలతో అందజేసి సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, రాష్ట్ర లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ ఛైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్, గూడూరి ఎరిక్షన్ బాబు, పిడిసిసి ఛైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, జనసేన జిల్లా నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్, జిల్లా టిడిపి ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నారాలోకేష్ పర్య టించే ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ నేతృ త్వంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎస్పి వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, మహిళా పియస్ డిఎస్పీ రమణ కుమార్, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పీలు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్‌సీఐ యన్.శ్రీకాంత్ బాబు, సీఐలు, ఆర్ఐ రమణారెడ్డి, సీతారామిరెడ్డి, యన్‌జి పాడు ఎస్సై శ్రీకాంత్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## అమ్మనబ్రోలులో మంత్రి లోకేష్‌ను కలసిన పొగాకు రైతులు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ పలువురు రైతులు మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు. అమ్మనబ్రోలులో వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వచ్చిన లోకేష్‌ను పొగాకు రైతులు కలుసుకొని తమ సమస్యను తెలియజేశారు. వెంటనే మంత్రి లోకేష్ వ్యవ సాయ మంత్రి అచ్చం నాయుడుకు ఫోన్ చేసి పొగాకు రైతుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విష యమై అవసరమైతే కేంద్ర పొగాకు బోర్డు అధికారులతో మాట్లాడాల్సిందిగా సూచించారు. దీనికి అచ్చంనాయుడు స్పందిస్తూ ధర పెంపు విషయమై ఇప్పటికే పొగాకు కొను గోలు చేసే కంపెనీలు, బోర్డు అధికారులతో మాట్లాడుతు న్నానని చెప్పారు.సాధ్యమైనంత త్వరగా రైతులకు గిట్టు బాటుధర అందించేలా చూడాలని మంత్రి లోకేష్ కోరారు.

## ఉపాస్ వైద్య శిబిరంలో ఉచిత సేవలు




ఒంగోలు ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ఆఫీస్ ఆవరణంలో సీనియర్ మేనేజర్ డిపో, ఎఫ్‌సిఐ, తంగరాజు సహకారంతో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి నిర్వహించిన వైద్య శిబిరం నందు ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ఉద్యోగులు, కుటుంబ సంభ్యులు సుమారు 60 మందికి షుగరు, బిపి, బిఎండి, సిర్‌పి, ఆర్ఏ ఫాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ క్యాంపు నందు వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి డాక్టర్ ఉల్చి జయ వర్ధన్, ఎండోక్రినాలోజిస్ట్, డయాబెటాలాజిస్ట్, డాక్టర్ వేమవరపు మహేష్, ఇన్ఫెక్షన్, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు పరీక్షించి ఉచితంగా మందులు అందచేశారు. ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, మందులు అందించడంలో ఉపాస్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందని డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరియైన వైద్యం చేయించుకోవడానికి ఉపయోగకరం అవుతుందని ఉపాస్ హాస్పిటల్ వైద్య బృందం తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు నందు వెంకటేష్ బాబు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

## వాట్సాప్ గవరెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**క్యూ ఆర్ కోడ్ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర – ప్రజల చేతిలో ప్రభుత్వం' ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని, వాట్సాప్ గవరెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వాట్సాప్ గవరెన్స్ సేవలపై రూపొంది ంచిన క్యూఆర్ కోడ్ సేవలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర – ప్రజల చేతిలో ప్రభుత్వం' ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింద న్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 161 ప్రభుత్వ సేవలు మొదటిసారిగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవలు సాంకేతికంగా, సురక్షితంగా ఉంటాయని, ప్రజల గోప్యత పట్ల అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తొలి దశలో 161 ప్రభుత్వ సేవలు, రెండో విడతలో 360 రకాల సేవలను వాట్సాప్‌లోనే అందుబాటులోకి తీసుకు వస్తాయని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా ఏపీలో వాట్సాప్ పాలనను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వాట్సాప్ ద్వారా వివిధ సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సమాచారం కూడా ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఇందుకోసం 9552300009 మొబైల్ నంబర్‌ను వాట్సాప్ ద్వారా వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, డిఆర్డిఏ పిడి నారాయణ, మెప్మా పిడి శ్రీహరి, సిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.